జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం 15-10-2025 పేజీలు : 8




## అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-ఇంజనీరింగ్
- విభాగంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్

3



## సన్న వరి బోనస్
# అందేదెన్నడో..?

**కరీంనగర్‌బ్యూరో, అక్టోబరు 14 :** రాష్ట్ర ప్రభుత్వం సన్న రకాల సాగును ప్రోత్సహించేందుకు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ప్రకటించింది. సాధారణంగా వానాకాలంలో మాత్రమే సన్న రకం వరి రైతులు సాగు చేస్తారు. యాసంగిలో వరి గింజ తయారయ్యే దశలో ఎండలు ముదిరి నీరందక తాలు పోయే అవకాశమున్నందున ఆ సీజన్‌లో సన్న రకాలను సాగు చేసేందుకు ఆసక్తి చూపించరు. ప్రభుత్వం క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో ఉమ్మడి జిల్లాలో రైతులు ధైర్యం చేసి సన్నరకాల సాగును పెంచి 1,25,224 మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించి కొనుగోలు కేంద్రాలకు విక్రయించారు. కరీంనగర్ జిల్లాలో 32,694, పెద్దపల్లి జిల్లాలో 79,345, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 8,786, జగిత్యాల జిల్లాలో 4,399 మెట్రిక్ టన్నులల సన్న రకం వరి ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వానికి విక్రయించారు. ఈ ధాన్యానికి సంబంధించిన డబ్బును ప్రభుత్వం ఆయా రైతుల ఖాతాల్లో 15 రోజుల్లోగానే జమ చేసింది. ప్రోత్సాహకంగా ఇస్తామన్న క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్‌ను మాత్రం ఇప్పటికీ చెల్లించలేదు. కరీంనగర్ జిల్లా రైతులకు 16.35 కోట్లు, పెద్దపల్లి జిల్లా రైతులకు 39.67 కోట్లు, రాజన్న సిరిసిల్ల జిల్లా రైతులకు 4.62 కోట్లు, జగిత్యాల జిల్లా రైతులకు 2.21 కోట్ల రూపాయల బోనస్ డబ్బులు చెల్లించాల్సి ఉన్నది. జూన్ మొదటి వారంలోగానే యాసంగి ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి కొనుగోలు కేంద్రాలను మూసివేశారు. నాలుగు నెలలుగా రైతులు బోనస్ డబ్బులు జమ కాక ఇబ్బంది పడుతున్నారు. వాన కాలం సాగు అవసరాలకు ఈ డబ్బు ఉపయోగపడుతుందని రైతులు ఆశించినా ఇప్పటి వరకు ఆ డబ్బును ప్రభుత్వం విడుదల చేయడం లేదు.



విద్యార్థుల సమస్యలను
## వెంటనే పరిష్కరించాలి

- డిప్యూటీ సీఎం. భట్టి విక్రమార్క మల్లు
- కలెక్టర్లు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి
- బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం

6 లో..




అధ్యక్షుని నియామక ప్రక్రియలో కార్యకర్తల
# ప్రజాభిప్రాయం కీలకమైనది

ఏఐసిసి పరిశీలకులు శ్రీనివాస్ మానె

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 14( ప్రజాజ్యోతి):** జిల్లా అధ్యక్షుని నియామక ప్రక్రియలో కార్యకర్తల ప్రజాభిప్రాయ కీలకమైనదని ఏఐసిసి పరిశీలకులు శ్రీనివాస్ మానె అన్నారు.డి సి సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష నియామక ప్రక్రియలో భాగంగా ఏఐసీసీ పరిశీలకులుగా జిల్లాకు విచ్చేసిన కర్ణాటక రాష్ట్రానికి చెందిన హంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీనివాస్ మనె, టిపిసిసి ఉపాధ్యక్షులు ఆత్రం సుగుణ, చిట్ల సత్యనారాయణ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మనె మాట్లాడుతూ దేశం మొత్తంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఒరవడిని సృష్టించిందన్నారు. కిందిస్థాయి కార్యకర్తల నుండి రాష్ట్ర స్థాయి నాయకత్వం వరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని నామినేటెడ్ పద్ధతిన నియమించకుండా

మిగతా 6లో...

# పెండింగ్ ప్రాజెక్టుల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**నగర పాలక సంస్థ కమీషనర్ ప్రఫూల్ దేశాయ్**

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ పెండింగ్ ప్రాజెక్టుల అభివృద్ధి పనులను డిసెంబర్ 31 లోగా పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీస్కోవాలని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయం లో మంగళవారం రోజు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ పెండింగ్ ప్రాజెక్టుల అభివృద్ధి పనులు, వీది దీపాల నిర్వాహణా వాటి సమస్యలు, ఫ్లడ్ ప్రపోజల్స్, 15 ఫైనాన్స్ అభివృద్ధి పనులు, నల్ల పన్నుల వసూళ్లు, నూతన అభివృద్ధి పనుల టెండర్ ప్రక్రియ తదితర అంశాలపై అధికారులతో సుధీర్ఘంగా చర్చించారు. పలు అభివృద్ధి పనుల పురోగతి వివరాలను అడిగి తెలుసుకొని సలహాలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో ప్రారంభించి ప్రస్తుతం పనులు కొనసాగుతున్న డిజిటల్ లైబ్రరీ భవనం, బాలసధన్ భవనం, ఐసీసీసీ భవనం అభివృద్ధి పనులతో పాటు ఎస్ వి పి భవనం ఆధునీకరణ అభివృద్ధి పనులను వేగవంతం పూర్తి చేయాలని అన్నారు. అక్టోబర్ మాసంలో ఎస్ విపి భవనం ఆధునీకరణ పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేసేలా చర్యలు తీస్కోవాలన్నారు. అంతే కాకుండా టవర్ సర్కిల్ రెనవేషన్ అభివృద్ధి పనులను కూడ ప్రారంభం చేసి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలని అన్నారు. అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసి క్లోజర్ సర్టిఫికేట్ ప్రిపేర్ చేయాలని ఆదేశించారు. మంచి నీటి సరఫరా లో ఇబ్బందులు రాకుండానీటి శుద్దీకరణ కేంద్రం లో చేపట్టిన మేజర్ మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. 14,34 ఎంఎల్ డి సంపు మీడియా రీప్లేస్ మెంట్ మరమ్మతు పనులతో పాటు 10 ఎంఎల్ డి వాష్ వాటర్ సంపు నిర్మాణం పనులను పూర్తి చేసి నీరు వృధా కాకుండా అరికట్టాలని అన్నారు. విలీన గ్రామాల డివిజన్ తో సహా నగర వ్యాప్తంగా



మంచి నీటి సరఫరా లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ చర్యలను ముందస్తుగానే చేపట్టాలని... విలీన గ్రామాల డివిజన్ లలో ఓపెన్ వెల్స్ వాటర్స్ సోర్స్ ను గుర్తించివేసవి కాలం త్రాగు నీటి సరఫరా లో సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నీటి సరఫరా కు సంబంధించిన ప్రధాన డిస్ట్రిబ్యూషన్ లైన్స్ ప్రపోజల్స్ కు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. నల్లా పన్నుల వసూళ్ళ పై స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీది దీపాల నిర్వాహణా సక్రమంగా చేపట్టాలనినగరంలో లైట్లు వెలగని చోట రీ ప్లేస్ చేసి నగర వ్యాప్తంగా వీది దీపాల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆదేశించారు. లైటింగ్ వ్యవస్థలో ఎక్కడ సమస్యలు రాకుండా నగర వ్యాప్తంగా వీది దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ లు సంజీవ్ కుమార్, యాదగిరి, డీఈలు లచ్చిరెడ్డి, ఓం ప్రకాష్, అయూబ్ ఖాన్, దేవేందర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ , ఏఈలు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**మంథనిలో నిర్వహించిన సంఘటన్ శ్రీజన్ కార్యక్రమానికి హాజరైన ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ జయ్ కుమార్**

**రామగిరి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్లో డిపాజిట్లపై లభిస్తున్న అత్యధిక వడ్డీ రేట్లను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ వై.బ్రహ్మానందరావు సూచించారు. ఆదివారంపేట, రాజాపూర్, బేగంపేట్ గ్రామాల్లో గృహాలను సందర్శించి ప్రజలకు సౌభాగ్య స్పెషల్ డిపాజిట్ స్కీమ్ వివరాలు తెలియజేశారు. ఈ పథకం కింద మహిళలు, సీనియర్ సిటిజన్లకు 8.50 శాతం, ఇతరులకు 8 శాతం వడ్డీ బ్యాంకు అందజేస్తోందని తెలిపారు. అదేవిధంగా బ్యాంకులో లాకర్ సౌకర్యం, బంగారు ఆభరణాలపై గ్రాముకు రూ.7,000 రుణం, గృహనిర్మాణ రుణం, విద్యా, వ్యవసాయ మరియు వ్యవసాయేతర రుణాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఖాతాదారులు ఫోన్‌పే, గూగుల్‌పే, కేడీసీసీ బ్యాంక్ యాప్ ద్వారా డిజిటల్ సేవలను పొందవచ్చని తెలిపారు. మరిన్ని



వివరాల కోసం బ్యాంకు సమయాల్లో సెల్: 9121014904 నంబరుకు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంలు రాజశేఖర్, మహేష్, మేనేజర్ హన్మంత్ రావు, గాంధీ నాయక్ తదితర బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడు మృతి



**సుల్తానాబాద్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ పూసాల భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా రాజీవ్ రహదారిపై ఆర్టిసి బస్సు ఢీకొని వృద్ధుడు మరణించాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సుల్తానాబాద్ పట్టణ పరిధిలోని పూసాల కు చెందిన బావు కొమురయ్య తండ్రి ఓదెలు 75 సంవత్సరాల వృద్ధుడు పూసాల ఎస్బిఐ బ్యాంకు లో డబ్బులు తీసుకొని పూసల లో గల తన సొంత ఇంటికి బయలుదేరిన క్రమంలో రాజీవ్ రహదారి దాటుచుండగా కరీంనగర్ నుండి మంచిర్యాల వెళ్లే ఆర్టీసీ బస్సు టి ఎస్ 10 యుసి 7913 ఢీకొని కొమురయ్య మరణించాడని స్థానికులు తెలిపారు.

# రాజన్న ఆలయ అభివృద్ధిపై బీజేపీ కుట్రలు, కుతంత్రాలు

**-అభివృద్ధి అడ్డుకుంటే ఇళ్లను ముట్టడిస్తాం**

**- కాంగ్రెస్ నేత న్యాత నవీన్**

**వేములవాడ, అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి):** గత ప్రభుత్వాల హాయంలో గత పాలకులు చేయలేని వేములవాడ రాజన్న పునర్నిర్మాణ అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వంలో సుమారు 150 కోట్లతో బీసీ నాయకుడు ఆది శ్రీనివాస్ చేస్తే బిజెపి నాయకులు ఓర్వలేకపోతున్నారని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు న్యాత నవీన్ విమర్శించారు. వేములవాడ రాజన్న ఆలయం ముందు బిజెపి నేతలు ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.



మంగళవారం రాజన్న ఆలయం ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత పాలకులు ఇచ్చిన హామీలు కూడా ప్రజలకు సక్రమంగా నెరవేర్చలేదని, కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి చేస్తే సహించలేక అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటే యూత్ కాంగ్రెస్ అక్రమార్కులకు అడ్డుగోడగా ఉంటుందని స్పష్టం చేశారు. గృహ నిర్మాణం చేసుకుంటే ఇంట్లో ఉండి పనులు చేసుకునే పద్ధతి ఎక్కడైనా ఉందా అని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వాలి కానీ, లేనిపోని కుట్రలు, కుతంత్రాలతో అభివృద్ధిని అడ్డుకోవడం మానుకోవాలని అన్నారు. కావలుసుకొని అభివృద్ధి అడ్డుకుంటే బిజెపి నేతల ఇళ్లను త్వరలో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అధ్యక్షుడు చిట్ల శ్రీనివాస్, జిల్లా జనరల్ సెక్రెటరీలు నాగం మురళి, లావుడ్య శేఖర్, నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ ఎన్నారం సాగర్, రూరల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రోమల ప్రవీణ్, అర్బన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, రూరల్ కోఆర్డినేటర్ ప్రసాద్, కో కోఆర్డినేటర్ సామల రజనీకాంత్, పట్టణ మైనార్టీ జనరల్ సెక్రెటరీ షాహిద్ పాషా, నక్క సాయి, షేక్ ఇర్ఫాన్, అక్కి సునీల్, కాసర్ల అరుణ్, సందెల శశి కుమార్, మ్యాదరి జాన్సన్, నేదురి రాకేష్, శివ, దీపక్, నవీన్ తదితర యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేడీసీసీ బ్యాంక్‌లో అత్యధిక వడ్డీ రేట్లను సద్వినియోగం చేసుకోండి

**- డిప్యూటీ జనరల్ మేనేజర్ వై.బ్రహ్మనందరావు**

**రామగిరి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్లో డిపాజిట్లపై లభిస్తున్న అత్యధిక వడ్డీ రేట్లను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ వై.బ్రహ్మానందరావు సూచించారు. ఆదివారంపేట, రాజాపూర్, బేగంపేట్ గ్రామాల్లో గృహాలను



సందర్శించి ప్రజలకు సౌభాగ్య స్పెషల్ డిపాజిట్ స్కీమ్ వివరాలు తెలియజేశారు. ఈ పథకం కింద మహిళలు, సీనియర్ సిటిజన్లకు 8.50 శాతం, ఇతరులకు 8 శాతం వడ్డీ బ్యాంకు అందజేస్తోందని తెలిపారు. అదేవిధంగా బ్యాంకులో లాకర్ సౌకర్యం, బంగారు ఆభరణాలపై గ్రాముకు రూ.7,000 రుణం, గృహనిర్మాణ రుణం, విద్యా, వ్యవసాయ మరియు వ్యవసాయేతర రుణాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఖాతాదారులు ఫోన్‌పే, గూగుల్‌పే, కేడీసీసీ బ్యాంక్ యాప్ ద్వారా డిజిటల్ సేవలను పొందవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం బ్యాంకు సమయాల్లో సెల్: 9121014904 నంబరుకు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంలు రాజశేఖర్, మహేష్, మేనేజర్ హన్మంత్ రావు, గాంధీ నాయక్ తదితర బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## గట్టెపల్లి మానేరు వాగులో మంచినీటి బావిని పరిశీలించిన

### మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

సుల్తానాబాద్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కరీంనగర్ మానేరు డ్యాం గేట్లు ఎత్తడంతో సుల్తానాబాద్ మండలంలోని గట్టెపల్లి మానేరు వాగులో ఉన్న మంచినీటి బావిలో మోటర్లు కాలిపోవడంతో సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పరిశీలించారు. పైనుండి వరద ఉధృతి అధికం కావడంతో బావి చుట్టూ ఉన్న ఇసుక కొట్టుకుపోయి మోటార్లు కాలిపోవడంతో వరద తగ్గిన అనంతరం మంగళవారం గట్టెపల్లి మంచినీటి బావిలో గల మోటర్లను బాగుపరిచారు. గత వారం రోజులుగా మున్సిపల్ ప్రాంతంలోని ప్రజలకు త్రాగునీరుకు కొంత ఇబ్బందులు ఎదుర్కోవడంతో మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అంతరాయం లేకుండా సరఫరా చేసి బావిలో ఉన్న మోటార్లను ఆధునికరించిన అనంతరం యధావిధిగా మంచినీరు అందించేందుకు చర్యలు చేపట్టారు. ఇట్టి మంచినీటి సరఫరా మరమ్మతులో స్థానిక మున్సిపల్ ఏ.ఈ. రాజ్ కుమార్, మంచినీటి సరఫరా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాలికలు సురక్షితంగా, విద్యావంతులుగా ఎదగాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి పుష్పలత

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 14 ( ప్రజా జ్యోతి ): బాలికలు సురక్షితంగా, విద్యావంతులుగా మరియు స్వయం సమర్థులుగా ఎదగడానికి సమాజంలోని ప్రతిఒక్కరూ సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవాధికరసంస్థ అధ్యక్షురాలు .బి.పుష్పలత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కుసుమరామయ్య జడ్పీహెచ్ఎస్ లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి.బి. పుష్పలత(%ఖీూజ%) గారు మాట్లాడుతూ ప్రతి బాలికా గౌరవంగా జీవించే హక్కు కలిగి ఉందని తెలిపారు. చట్టాలపై ప్రతి మహిళ అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన మరియు చిత్రలేఖనం పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ గారు మాట్లాడుతూ బహుమతులు జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ మరియు తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ స్పాన్సర్ చేయబడి తీసుకోబడ్డాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ ఎస్ఐ వినీత రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ మోతిలాల్, ఎ.వేణు న్యాయవాది, జి.ఆంజనేయులు న్యాయవాది మరియు సిహెచ్.భాస్కర్, లోక్ అదాలత్ సభ్యులు పాల్గొన్నారు.



## 300 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

కరీంనగర్ క్రైం, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి: అక్రమంగా నిల్వ చేసిన 300 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని కరీంనగర్ రూరల్ పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దుబ్బపల్లి గ్రామంలో కర్రె గంగారాం అనే వ్యక్తి ఓ ఇంట్లో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని పెద్ద ఎత్తులో నిలువ ఉంచారనే సమాచారం అందించారు, దీంతో కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి సుమారు 629 బస్తాల్లో నిల్వ చేసిన 300 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పగించి కర్రె గంగారాం పై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు, ప్రజలకు ఉచితంగా అందిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని కొందరు అక్రమార్కులు పక్కదారి పట్టిస్తున్నారని ఎవరైనా పీడీఎస్ బియ్యాన్ని విక్రయించిన, నిలువచేసిన కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు, ఈ దాడుల్లో ఎస్ఐ నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పిల్లలను బయటకు పంపితే కఠిన చర్యలు

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- కలెక్టర్లు వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యులతో భేటీ అవ్వాలి
- బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సిఎం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 14: బకాయిల కోసం తరగతి గదుల నుంచి పిల్లలను బయటకు పంపితే కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మంగళవారం హైదరాబాద్ నుంచి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం పై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ , ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద ప్రైవేటు పాఠశాల యాజమాన్యులు వారి బడులలో చదివే విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయడానికి వీలు లేదని అన్నారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు ప్రభుత్వం చెల్లిస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజు కట్టమని అడగటం లేదా విద్యార్థులను బయటకు పంపడం వంటి వాటికి పాల్పడితే తీవ్రంగా పరిగణించి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల నుంచి విద్యార్థులను బయటికి పంపడానికి వీలు లేదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యులతో సమావేశమై పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులకు గురి చేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కు ఏదైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. సామాజిక బాధ్యతగా భావించి విద్యా రంగం పై ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం క్రమ పద్ధతిలో విడుదల చేస్తుందని, బకాయిల కోసం విద్యార్థులను అవమానించినట్లు ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. తరగతి గదిలో నుంచి పిల్లలను బయటకు పంపిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ జాబితాను కలెక్టర్ల సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో జరుగుతున్న పాఠ్యాంశాల బోధన, అక్కడ ఉన్న వసతులను సైతం పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్ తో బెస్ట్ అవైలబుల్ స్కూల్ కింద ఎంఓయూ చేసుకునే సమయంలోనే ఫీజులను దృష్టిలో ఉంచుకొని పిల్లలను ఇబ్బంది పెట్టకూడదు అనే కండిషన్ ఉంటుందని అన్నారు. పిల్లలను బయటకు పంపడం రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కును నివారించడమేనని దీనిని తీవ్రంగా పరిగణించాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. పిల్లలను ఇబ్బందులకు గురిచేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆ పిల్లలను అవసరమైతే మరో బెస్ట్ అవైలబుల్ స్కూలుకు వెంటనే ట్రాన్స్ ఫర్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో దసరా తర్వాత పిల్లల అటెండెన్స్ గమనించాలని , పాఠశాలలు చేస్తున్న ఇబ్బందుల కారణంగా పిల్లలు వెళ్లడం లేదని అన్నారు. రాష్ట్రంలో చాలా చోట్ల పిల్లలు ధర్నా చేసే పరిస్థితి ఉందని, దీనిని కలెక్టర్లు జిల్లా విద్యాశాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ వెంటనే నివారించాలని, సంబంధిత పాఠశాల యాజమాన్యులతో చర్చించి పిల్లలకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-ఇంజనీరింగ్ విభాగంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), అక్టోబర్-14:- పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో రామగిరి, జూలపల్లి, ధర్మారం, మండలాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాబోయే 5 నుంచి 10 సంవత్సరాల వరకు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల అభివృద్ధి పనులకు ఎస్.ఎం.సి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) తీర్మానాల ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలలో స్పష్టమైన మార్పు కనిపించే దిశగా అభివృద్ధి పనులు జరగాలని, అభివృద్ధి పనులు పూర్తి చేసిన తర్వాత వచ్చే మార్పును ప్రజలకు వివరించాలని అన్నారు. జిల్లాలో జూనియర్ కళాశాల అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో ఉన్నందున సంబంధిత పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో మంజూరు చేసిన నూతన తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, డిసెంబర్ చివరి వరకు తహసిల్దార్ భవనాలు అందుబాటులోకి రావాలని, అవసరమైన మేర నిధులను నేరుగా అందిస్తామని, అనవసరంగా పనులు ఆలస్యం చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారం అభివృద్ధి పనులు ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు పూర్తయ్యేలా చూడాలని, పూర్తి చేసిన పనులకు సంబంధించి ఎంబి రికార్డింగ్స్ నమోదు చేసి వెల్లుల్లి సమర్పించాలని అన్నారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖ పరిధిలో మంజూరైన వివిధ రోడ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్ చివరి దశలో ఉన్న పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో మరమ్మతు పనుల పురోగతి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ వాటిని సత్వరమే పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ, ఈ.ఈ. పి. ఆర్.గిరీష్ బాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆందోళనలకు దిగి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

**-బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి**



**ముస్తాబాద్: అక్టోబర్ 14( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీజేపీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున వేములవాడ రాజన్న ఆలయం యొక్క అభివృద్ధిలో భాగంగా దర్శనాలను. భక్తులకు నిలిపివేస్తూ ఏకాంత సేవలు. చేస్తూ అర్జిత సేవలు మరియు భక్తులు రాజన్న దర్శించుకునేదంతా భీమన్న ఆలయంలోకి మార్చడం అన్న విషయాన్ని వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ చేసిన ఆందోళనను పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ యొక్క సూచనలను తీసుకొని నేడు హిందువుల మనోభావాలను దెబ్బ తినకుండా అదే రకంగా భక్తుల యొక్క నమ్మకాలను వమ్ము చేయకుండా రాజన్న ఆలయ ఆవరణలోనే దర్శనాలను ఏర్పాటు చేస్తూ అదే రకంగా అర్జిత సేవలను కూడా ఏర్పాటు చేస్తూ ఏదైతే రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మేం ఆహ్వానిస్తున్నామని,అదే రకంగా భారతీయ జనతా పార్టీ హిందువుల మనోభావాలు భక్తులను నమ్మకాల పట్ల విశ్వాసంతో చేసే కార్యక్రమాలు తప్ప అభివృద్ధికి ఎప్పుడూ భారతీయ జనతా పార్టీ ఆటంకం కాదు అని అన్నారూ, వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం యొక్క అభివృద్ధిని భారతీయ జనతా పార్టీ ఆహ్వానిస్తుంది, అని తెలిపారు, అందులో భాగంగా భక్తులకు రాజన్నను దూరం చేస్తాం అంటేనే భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుంది అని అన్నారు, భీమన్న ఆలయంలో అర్జిత సేవలను భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుంది కానీ మా యొక్క ఆందోళనను పార్లమెంటు సభ్యులు సూచనలు తీసుకొని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షదాయకం అని అన్నారు, మరి దాన్ని భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తున్నది, తెలిపారు, ఎల్లవేళలా హిందువుల భక్తుల మనోభావాలను కాపాడే భారతీయ జనతా పార్టీ అని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి, అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, చిట్నీని శ్రీనివాస్ రావు, కమిటీకారి పద్మ, మండల ఉపాధ్యక్షుడు చికోటి మహేశ్,దీటి సత్తయ్య, పప్పుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ అబ్జర్వర్ ను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**ముస్తాబాద్: అక్టోబర్ 14( ప్రజా జ్యోతి ) :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా అధ్యక్షుని కోసం ఏఐసీసీ అబ్జర్వర్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరైనారు, ఈ సందర్భంగా ముస్తాబాద్ పట్టణం నుండి కాంగ్రెస్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొని ఏఐసీసీను సాల్వతో సన్మానించారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి, జిల్లా నాయకులు సంగీతం శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు గౌస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు,మండల అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి, జలగం ప్రవీణ్, హమీద్, సద్ది లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో ఒకినావా విద్యార్థులకు పతకాలు

**-ఒకినావా అకాడమి ఫౌండర్ అబ్దుల్ మన్నన్**



**వేములవాడ, అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో జరిగిన కరాటే పోటీలలో ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులుప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లుఫౌండర్ అబ్దుల్మన్నన్తెలిపారు. మంగళవారంఆయనమాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా తీసుకొని స్కూల్గేమ్ఫెడరేషన్ఆధ్వర్యంలోకరాటేపోటీలునిర్వహిస్తున్నాదన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కరాటే టోర్నమెంట్ ను గోదావరిఖని ఆర్సివో క్లబ్ లో ఆదివారం నిర్వహించగా, ఈ పోటీల్లో రాజన్న సిరిసిల్ల జట్టు నుండి అండర్ -17 విభాగంలో వేములవాడ పట్టణంలోని కిడ్స్ కాన్వెంట్ స్కూల్ భావివ్య, వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి నిర్మల స్కూల్ కు చెందిన ఘర్షిత్, షఫీక్ బంగారు పతకాలు సాధించి, రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. కిడ్స్ కాన్వెంట్ చెందిన అండర్ -17 విభాగంలో పవన్ రాజ్, అండర్ 14 విభాగంలో అనన్య, గౌతమ్ వాణి విద్యాలయంకి చెందిన సూర్య ప్రకాష్ సిల్వర్ సాధించినట్టు పేర్కొన్నారు. విజేతలను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అజ్మీర్ రాందాస్, జిల్లా ఎస్జి ఎఫ్ సెక్రెటరీ శ్రీనివాస్, కిడ్స్ కాన్వెంట్ స్కూల్ కరస్పాండెంట్ దరక్షన్ వసిఫియా, నిర్మల స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ అర్సి, వాణి విద్యాలయం కర్రస్పాండెంట్ అనంతరెడ్డి, అభినందించారు.

# కేటీఆర్ ను కలిసిన మాజీ సర్పంచ్ మధు



**తంగళ్ళపల్లి అక్టోబర్ 14:(ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ మాజీ సర్పంచ్ ,జిల్లా మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మాట్లా మధు తన పుట్టిన రోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలసి పూల బొకే అందచేశారు. ఈ సందర్భంగా మధు కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండూరీ రవీందర్ రావు,మధు వెంట బి ఆర్ ఎస్వీ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు తదితరులు ఉన్నారు.

# రాజన్న దర్శనాలను స్వాగతిస్తున్నాం

**భాజపా మండల అధ్యక్షుడు కోడే రమేష్**



**గంభీరావుపేట అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):** వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పేరుతో రాజన్న దర్శనాలను భీమన్న ఆలయంలోకి మార్చడాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ లు బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు మరియు జిల్లా భాజపా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆదర్శాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ చేసినన్ని ఆందోళన కార్యక్రమాలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనాలను వేములవాడ రాజన్న ఆలయంలోనే దర్శనాలను కొనసాగించడానికి తీసుకున్న నిర్ణయాన్ని గంభీరావుపేట భాజపా మండల శాఖ స్వాగతిస్తూ స్వీట్లు పంపిణీ చేసుకోవడం జరిగింది. హిందూ దేవుళ్ళ పట్ల గాని హిందువుల మనోభావాలకు పట్ల కాని ఏ నిర్ణయం వ్యతిరేకంగా తీసుకున్న భారతీయ జనతా పార్టీ ముందుండి పోరాడుతుందని కోడె రమేశ్ తెలియజేశారు. రాజన్న భక్తుల పట్ల చేసిన నిరసన, ఆందోళన కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వానికి అర్థమైంది కానీ స్థానిక కాంగ్రెస్ నాయకులకు అర్థం కాకపోవడం శోచనీయమన్నారు. భారతీయ జనతా పార్టీ ఎప్పుడు కూడా అభివృద్ధికి ఆటకం కాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు హర్ష గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ నాగరాజుగౌడ్ చంద్రం యాదవ్ దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ ప్రశాంత్ రావు శ్రీనివాస్ చారి దేవేందర్ నాయక్ నవీన్ సతీష్ నాయక్ నాయకులు పాల్గొన్నారు.భారత్ మాతాకీ జై

# మంత్రి శ్రీధర్ బాబు పరామర్శ



**మంథని, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** యాక్సిడెంట్ లో గాయపడ్డ జర్నలిస్ట్ సాగర్ ను వారి కుటుంబ సభ్యులను మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. సివిఆర్ న్యూస్ రిపోర్టర్ మిరియాల సాగర్ ప్రయాగరాజ్ వెళ్లి వస్తున్న సమయంలో ఆక్సిడెంట్లో తీవ్రంగా గాయపడగా మంగళవారం మంథని పట్టణంలో సాగర్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి మంత్రి శ్రీధర్ బాబు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఆలు ప్రసాద్, పెంటరి రాజు లు ఉన్నారు.

# గొల్లపల్లిపాన్ షాప్ లో దొంగతనం

**కేసు నమోదు ఎస్ఐ రాహుల్ రెడ్డి**

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని



రాచర్ల గొల్లపల్లి బస్టాండ్ గాంధీ విగ్రహం దగ్గర గల పాన్ షాప్ లో మహ్మద్ ఖరీఫ్ ,సోమవారం రాత్రి వరకు 10 గంటల వరకు పాన్ షాప్ నడిపి తాళం వేసిన తర్వాత దొంగతనం జరిగినదని అందులో విలువగల సిగరెట్ డబ్బాలు ,పాన్ మసాలాలు దొంగలించబడ్డాయని ఫిర్యాదులు చేశారు. పోలీసులు దర్యాప్తు జరిపి కేసు నమోదు చేసినట్టు ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.

# జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలో గంజాయి పట్టివేత

**మేడిపల్లి,అక్టోబర్ 14,(ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి గ్రామ శివారులో మంగళవారం గంజాయి పట్టుకున్నట్లు మేడిపల్లి ఎస్సై యం. శ్రీధర్ రెడ్డి తెలిపారు.మేడిపల్లి పోలీసు వారికి మేడిపల్లి గ్రామ శివారులో బద్దం నాగరాజు తండ్రి. సాయి రెడ్డి, 26 వయసు గుదేటి కాపు తాండ్రియాల కథలాపూర్ మండలం అనుమానంగా కనిపించగా అతన్ని తనిఖీ చేయగా అతని వద్ద 200 గ్రాముల గంజాయి దొరికినది. అట్టి వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.గంజాయి గురించి ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు అందించాలని ఆయన కోరారు.గంజాయి కలిగి ఉన్నా, విక్రయించినా, సరఫరా చేసినా, వారికి సహకరించినా చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎస్సై




శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు.గంజాయి పట్టుకున్న మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డిని, కానిస్టేబుల్ నాగరాజుని మరియు సిబ్బందిని ఎస్పి అశోక్ కుమార్ ఐపీఎస్, మెట్పల్లి డీస్పీ ఏ. రాములు, కోరుట్ల సిఐ బి. సురేష్ బాబు అభినందించారు.

# విద్యుత్ షాక్ మృతుడి కుటుంబానికి 5లక్షల ఎక్స్ గ్రేషియా

**కొడిమ్యాల,అక్టోబర్ 14,(ప్రజాజ్యోతి):** మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన చిలువేరి వెంకటరెడ్డి గత 7సంవత్సరాల క్రితం విద్యుత్ షాక్ తో మరణించగా అతని కుటుంబానికి విద్యుత్ శాఖ తరుపున 5లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించగా మంగళవారం విద్యుత్ శాఖ ఎస్ఈ సుదర్శనం మృతుడి భార్యకు రూ.5లక్షల చెక్కును అందించారు.ఈ కార్యక్రమంలో డిఈ గంగారాం,మల్యాల ఏడిఈ మహేందర్,విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



# లిఫ్ట్ ఇరిగేషన్ మోటార్లను పరిశీలించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

**బీర్ పూర్, అక్టోబర్ 14,ప్రజాజ్యోతి:** బీర్ పూర్ మండలం చిన్న కొల్వాయి లిఫ్ట్ ఇరిగేషన్ మోటార్లను పరిశీలించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.పంపులలో పేర్కపోయిన ఇసుకను తొలగిస్తేనే పంపులు ఆపరేట్ అవుతాయి ఇసుక తీస్తేనే నీరు సరఫరా అవుతుంది.వెంటనే మెకానికులని మాట్లాడి చేపిస్తే కనీసం ఒక పంప్ అయినా నడుస్తది లేకపోతే రైతులకు సమస్య అవుతుంది. పంట పొలం పోతే అధికారులే కారకులు అవుతారు.ఉన్నత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు.జీవన్ రెడ్డి రైతులకు సమస్య లేకుండా వెంటనే మెకానికులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చేయాలని సూచించారు.దీనితో పాటు రోళ్లవాగు ప్రాజెక్టు .25 టీఎంసీ లోపు గేట్స్ త్వరగా బిగించాలి అని సూచించారు.25 టీఎంసీ లోపు గేట్స్ బిగించడంలో ఎవరికి అభ్యంతరం లేదు నవంబర్ వరకు గేట్స్ బిగించాలి అన్నారు.అధికారులు జీవన్



రెడ్డి తో షెటర్స్ ఆర్డర్ చేయడం జరిగింది పని కూడా పూర్తి అవుతుంది నవంబర్ చివరిలోపు షెటర్స్ బిగించడం జరుగుతుందని అన్నారు. కొల్వాయి గ్రామ శెనగా కుంట పైపు కలెక్షన్ కలపాలని సూచించారు.సానుకూలంగా స్పందించిన అధికారులు బీర్ పూర్ మండలం లోని రోళ్లవాగు షెటర్స్ తో పాటు తక్షణమే లిఫ్ట్ ఇరిగేషన్ మోటర్ల పైపులు మరమ్మతులతో పాటు శెనగ కుంట పైపు కలెక్షన్ పనులు ప్రారంభిస్తాం అని జీవన్ రెడ్డి కి తెలిపారు.అనంతరం గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలించారు జీవన్ రెడ్డి.రైతాంగానికి ప్రకృతి సహకరిస్తుంది పంటకు సాగు నీరు అందుతున్న అని సందేహం ఉండే రైతులు అందరికి కానీ కాలం సహకరించడంతో పంటలు బాగా పండుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాల నివారణకే పోలీసు కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం

**-కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్**



**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 14,ప్రజాజ్యోతి:** నేరాల నివారణ కోసమే పోలీసు కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని ప్రజల రక్షణ,భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యమని కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ అన్నారు,పోలీస్కమ్యూనిటీకార్యక్రమంలోభాగంగామంగళవారం కొత్తపల్లి మండలం బావుపేట గ్రామంలో ఏసీపీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలోకమ్యూనిటీ కాంటాక్టు కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు,నేరాల నియంత్రణలో వాటి ప్రాముఖ్యత,ఆన్ లైన్ మోసాలు,మైనర్ డ్రైవింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్,బాల కార్మిక వ్యవస్థ,షీ టీమ్,సోషల్ మీడియా ఉపయోగాలు,వివిధ చట్టాలపై అవగాహన,ట్రాఫిక్ రూల్స్,గంజాయి వంటి మాదక ద్రవ్యాలు యువతపై ఎటువంటి ప్రభావం చూపుతుందో గ్రామ ప్రజలకు వివరించినట్లుతెలిపారు,ప్రజలకుచట్ట విరుద్ధమైన కార్యక్రమాలకు దూరంగా ఉండాలని కోరారు.మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలుఇవ్వద్దనివారిని గమనిస్తూ ఉండాలని సూచించారు,ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్,ఎస్సై సాంబమూర్తి,గ్రామ ప్రజలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు,

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**జగిత్యాల అర్బన్, అక్టోబర్14,ప్రజాజ్యోతి:** జగిత్యాల పరిసర గ్రామాలలో 2025 అక్టోబర్15 బుధవారం రోజున ఉదయం 9 గంటల నుండి 11.30 గంటల వరకు 33/11 కేవీ సబ్ స్టేషన్ తారకరామనగర్లో పలు అభివృద్ధి పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా ఈ క్రింది గ్రామాల్లో నిలిపివేయబడును టీ.ఆర్ నగర్ ధరూర్, నర్సింగాపూర్ మరియు వంజరిపల్లి గ్రామాలలోని అన్ని రంగాల విద్యుత్ సహకరించగలరు అని కే. గంగారాం డివిజనల్ ఇంజనీర్ విద్యుత్ శాఖ జగిత్యాల వారు తెలిపారు.

# బీఆర్ఎస్ బాకీ కార్డ్ చూపిస్తూ నిరసన



**ముస్తాబాద్ :అక్టోబర్ 14( ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో మంగళవారం రోజున తెలంగాణ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రజాపాలనలో 22 నెలల పాలనలో హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క బాకీ కార్డు చూపిస్తూ నిరసన తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా , నిరుద్యోగ భృతి, విద్యార్థులకు స్కూటీ, విద్య భరోసా కార్డు, మహిళలకు వృద్ధులకు పెన్షన్, షాది ముబారక్ కళ్యాణ్ లక్ష్మి తులం బంగారం వంటి అనేక అ 420 హామీలను ఇచ్చి, ప్రజలను మభ్యపెట్టి, తీరా గెలిచాక హామీలను అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదాం అని తెలిపారు, మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ బాకీ కార్డును పంపిణీ చేస్తామని తెలిపారు.ఇప్పటికైనా ప్రజలు పది సంవత్సరాలు కేసీఆర్ చేసిన అనేక సంక్షేమ పథకాలను గుర్తుంచుకోవాలని వచ్చే స్థానిక ఎన్నికలలో మద్దతు తెలిపాలని కెసిఆర్ కేటీఆర్ ను గెలిపించుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు,మాజీ ఏఎంసి చైర్మన్లు అక్కరాజు శ్రీనివాస్, శీలం జానాభాయి, పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి,మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య,మాజీ జడ్పీ కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా,మాజీ పట్టణ అధ్యక్షులు రాచమడుగు సంతోష్ రావు,గూడూరి భరత్, యూత్ అధ్యక్షుడు శీలం స్వామి కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్,మహిళా నాయకురాళ్లు, డబ్బేడ రేణుక, కుర్ర సావిత్రి, స్వర్ణ లత, మాజీ వైస్ చైర్మన్ కొమ్మెట రాజమల్లు డబ్బేడ రాజు, కోడె శ్రీనివాస్, దొరగొళ్ల బాలయ్య,పడిగే ఆంజనేయులు,చెక్కపల్లి రాజు, శ్రీనివాస్, పూస బాలయ్య,వంగూరి దిలీప్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు నారాయనోజ్ సతీష్, రేపాక బాల్ నర్స్, నర్సింలు అనిల్, నరేష్,పొట్లపల్లి కిషన్ .. పాల్గొన్నారు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**మంథని, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):** మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగపురి ఇటుక బట్టీల వద్ద ఉప్పు మహేష్ (35) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మంథని మండలం స్వర్ణ పెల్లి గ్రామానికి చెందిన ఉప్పు మహేష్ మంథనిలో సెల్ఫ్ మోటర్



రిపేరర్ వద్ద హెల్పర్ గా పనిచేస్తున్నాడు. సోమవారం సాయంత్రం గంగాపురి ఎస్ ఎస్ బి ఇటుక బట్టి క్రేన్ రిపేర్ కోసం డ్రైవర్ తో వెళ్ళాడు. తనకు కడుపు నొస్తుందని బహిర్భూమికి వెళ్లి వస్తానని డ్రైవర్ కు చెప్పి వెళ్లిన మహేష్ తిరిగి రాలేదు. అతని ద్విచక్ర వాహనం అక్కడే ఉంది. ఇటుక బట్టి దగ్గర తీసిన గుంతలో పడిపోయి ఉన్న మహేష్ ను చూసిన అటుగా వెళుతున్న వారు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు మహేష్ ను బయటకు తీయగా అప్పటికే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని రోధిస్తూ మహేష్ ను ఒక వ్యక్తి చంపుతానని పలుమార్లు బెదిరించాడని ఆరోపించారు. దీంతో మహేష్ ప్రమాదవశాత్తు మరణించడా లేక ఎవరైనా హత్య చేసి బురద గుంతలో పడవేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి కరీంనగర్ జిల్లా డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలి

**జిల్లా యువజన కాంగ్రెస్ వినతి**



**కరీంనగర్ టౌన్ అక్టోబర్ 14 ( ప్రజా జ్యోతి ):** కరీంనగర్ జిల్లా డిసిసి అధ్యక్ష పదవిని ప్రముఖ విద్యావేత్త కార్యకర్తలకు భరోసా అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ని నియమించాలని శ్రీ శ్రీనివాస్ మనె, ఏఐసిసి పరిశీలకులు, హంగళ్ ఎమ్మెల్యే ( కర్ణాటక) కి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కిమ్ ఫహద్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కిమ్ ఫహద్ మాట్లాడుతూ నరేందర్ కు కరీంనగర్ లోని వివిధ విభాగాల కార్యకర్తలతోకాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుండి నరేందర్ రెడ్డి పార్టీకి అంకితభావంతో పని చేస్తున్నారని పార్టీ సూచనల ప్రకారం వివిధ పాల్గొనడమే కాకుండా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని ముఖ్యంగా బడకు బలహీన వెనుకబడిన వర్గాలకు సైతం చేతునిస్తున్నారని ముఖ్యంగా కార్యకర్తలకు భరోసా కల్పిస్తున్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. అని ఆయన అన్నారు. కరీంనగర్ జిల్లాలోని వివిధ వర్గాల ప్రజలతో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బిసి, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో చక్కటి సంబంధాలను కొనసాగిస్తున్నారని అవసరం ఉన్నవారికి తక్షణంగా సహాయం చేయడం కాకుండా వారికి చేయూతనిస్తున్నారని చాలా చక్కటి దృక్పథంతో కలిగిన నాయకుడు నరేందర్ అని వారు తెలిపారు.అదే విధంగా పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో స్వల్ప ఓట్లతో ఓటమి పాలైనప్పటికీ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడానికిచొరవ తీసుకుంటున్నారని వారు తెలిపారు. ప్రజాభిమానం చూరగొన్న నరేందర్ రెడ్డి కి డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వడం వలన కరీంనగర్ జిల్లాలో రానున్నటువంటి ఎన్నికలలో విజయఢంకా మోగించడం ఖచ్చితమని తెలిపారు నరేందర్ రెడ్డి కి పదవి ఇచ్చినట్లయితే మేమందరం అంకితభావంతో కృషిచేసి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను గడపగడపకు తలిపి కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకురావడానికి వారితో కలిసి పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఎండి అజీమ్, రాచర్ల శ్రీనివాస్, నయీముద్దీన్, ఆసిఫ్, సిద్ధూ, రవి, శ్రీకాంత్,అనిల్, రవితేజ, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- డిప్యూటీ సీఎం. భట్టి విక్రమార్క మల్లు**

**- కలెక్టర్లు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి**

**- బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**- హాజరైన కలెక్టర్ ఎం. హరిత**




**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -14 (ప్రజా జ్యోతి ):** బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం పై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ , ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ఎం. హరిత హాజరయ్యారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వారి బడులలో చదివే విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయడానికి వీలు లేదని స్పష్టం చేశారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు కలెక్టర్లు వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యులతో సమావేశమై విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కు ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. సామాజిక బాధ్యతగా భావించి విద్యా రంగం పై ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం క్రమ పద్ధతిలో విడుదల చేస్తుందని స్పష్టం చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో జరుగుతున్న పాఠ్యాంశాల బోధన, వసతులను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.ప్రైవేట్ స్కూల్స్ తో బెస్ట్ అవైలబుల్ స్కూల్ కింద ఎంఓయూ చేసుకునే సమయంలోనే ఫీజులకు సంబంధించిన అంశాలు ఉంటాయని యాజమాన్యాలకు తెలపాలని అన్నారు. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కలెక్టర్లు జిల్లా విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుంటూ పాఠశాల యాజమాన్యులతో చర్చించి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాజుల సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎం. హరిత మాట్లాడుతూలు జిల్లాలో ఎస్సీ విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ 7 ఉండగా, 338 మంది చదువుతున్నారని, అలాగే ఎస్టీ విద్యార్థులకు ఒక స్కూల్ ఉండగా 35 మంది విద్యార్థులు చదువుతున్నారని కలెక్టర్ ఎం. హరిత తెలిపారు. ఆయా విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంచార్జి విద్యాధికారి వినోద్ కుమార్, డీఎస్ సీడీఓ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ




**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 14( ప్రజాజ్యోతి):** డా. బి.ఎన్. రావు హెల్త్ ఫౌండేషన్ సౌజన్యంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో మహిళల కోసం ఉచిత "కుట్టు శిక్షణా కార్యక్రమం" మూడవ బ్యాచ్‌ను మంగళవారం నగరంలో ఘనంగా ప్రారంభించారు. కరీంనగర్ నాక్ కేంద్రాల్లో ఒక్కో బ్యాచ్‌కు 15 మంది చొప్పున, నిరుపేద మహిళలను ఎంపిక చేసి శిక్షణకు చేర్చారు. ఈ శిక్షణా కార్యక్రమం ఒక నెల పాటు కొనసాగనుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బి ఎన్ రావు హెల్త్‌ఫౌండేషన్ చైర్మన్ డా. బి.ఎన్. రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. బి.ఎన్. రావు మాట్లాడుతూ, "ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళా శక్తిని మరింత ప్రోత్సహించడం మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. అలాగే,న్యాక్ సంస్థతో కలిసి రానున్న రోజుల్లో మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.డా. బి.ఎన్. రావు హెల్త్ ఫౌండేషన్ అందిస్తున్న ఆర్థిక సహకారానికి, శిక్షణా కార్యక్రమాలకు న్యాక్ అధికారులు అభినందనలు తెలిపారు.ఇలాంటి కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధికి, స్వయం ఉపాధి అవకాశాల సృష్టికి, వృత్తి నైపుణ్యాల పెంపునకు గణనీయమైన దోహదం జరగనుందనిఈ కార్యక్రమం ముగిసిన అనంతరం శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రామాణిక శిక్షణా సర్టిఫికేట్లు కూడా పంపిణీ చేయనున్నారు. నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఝాన్సీ, డా. పొలస రామ్ కిరణ్,గంగ,న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ జి. రమేష్, న్యాక్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధ్యక్షుని నియామక ప్రక్రియలో కార్యకర్తల ప్రజాభిప్రాయం కీలకమైనది

**ఏఐసిసి పరిశీలకులు శ్రీనివాస్ మానె**



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 14( ప్రజాజ్యోతి):** జిల్లా అధ్యక్షుని నియామక ప్రక్రియలో కార్యకర్తల ప్రజాభిప్రాయ కీలకమైనదని ఏఐసిసి పరిశీలకులు శ్రీనివాస్ మానె అన్నారు.డి సి సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష నియామక ప్రక్రియలో భాగంగా ఏఐసీసీ పరిశీలకులుగా జిల్లాకు విచ్చేసిన కర్ణాటక రాష్ట్రానికి చెందిన హంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీనివాస్ మనె, టిపిసిసి ఉపాధ్యక్షులు ఆత్రం సుగుణ, చిట్ల సత్యనారాయణ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మనె మాట్లాడుతూ దేశం మొత్తంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఒరవడిని సృష్టించిందన్నారు. కిందిస్థాయి కార్యకర్తల నుండి రాష్ట్ర స్థాయి నాయకత్వం వరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని నామినేటెడ్ పద్ధతిన నియమించకుండా క్షేత్రస్థాయిలో బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు విభాగాల అధ్యక్షులు ముఖ్య నేతలు పార్టీ కార్యకర్తల అభిప్రాయ సేకరణ చేపట్టి ఎవరిని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమిస్తే వారు ప్రజలకు అందుబాటులో ఉంటారో ,ప్రజా పాలనలో భాగస్వాములై సమన్వయకర్తగా పనిచేయగలుగుతారో, అలాంటి వారిని ఎన్నుకునే ఉద్దేశంతో ఈ నూతన పద్ధతికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ నియామక ప్రక్రియ ఇప్పటివరకు ఐదు రాష్ట్రాలలో విజయవంతమైందన్నారు.ఆరో రాష్ట్రంగా తెలంగాణలో ఈ ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలోకరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, పీసీసీ ప్రధాన కార్యదర్శి రహమతు హుస్సేన్, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు, ఊట్కూరు నరేందర్ రెడ్డి పిసిసి కోఆర్డినేటర్ మ్యాడం బాలకృష్ణ, నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఎండి తాజ్, పులి ఆంజనేయులు గౌడ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, శ్రావణ్ నాయక్,కొరివి అరుణ్ కుమార్, మడుపుమోహన్, పత్తి మధు, పురం రాజేశం, పత్తి కృష్ణారెడ్డి, ముస్తాక్,అబ్దుల్ రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించండి

**- ఏఐసీసీ అబ్జర్వర్ మాజీ ఎంపీ జయకుమార్‌ను**

**కలిసిన ఫీల్డ్ అసిస్టెంట్లు**



**రామగిరి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** మంథనిలోని లక్ష్మీ నరసింహ శివ కిరణ్ గార్డెన్స్‌లో సోమవారం ఏఐసీసీ అబ్జర్వర్, మాజీ ఎంపీ జయకుమార్ నీ జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ (ఐఎన్టీయూసీ) ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను, ఉద్యోగ భద్రత, వేతనాల పెంపు, సేవా నియమావళి వంటి అంశాలను వివరించి, తమ సంవత్సరాలను పరిష్కరించేల కృషి చేయాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ (ఐఎన్టీయూసీ) అధ్యక్షులు ఆవాల ప్రసాద్, జనరల్ సెక్రటరీ వేల్పుల దేవేందర్, ఉపాధ్యక్షులు ముప్పిడి నగేష్, డివిజన్ అధ్యక్షులు అరుకుల రమేష్, మంథని మండల అధ్యక్షుడు అర్జున్, రామగిరి మండల అధ్యక్షుడు పెరవేణి కొమరయ్య, ఎంజాల సతీష్, కొత్త ప్రవీణ్, వెంకటేష్, మంథని పోశం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క**

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):** బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వారి బడులలో చదివే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మంగళవారం హైదరాబాద్ నుంచి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం పై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వారి బడులలో చదివే విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయడానికి వీలు లేదని తెలిపారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు ప్రభుత్వం చెల్లిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు . జిల్లా కలెక్టర్లు వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యులతో సమావేశమై విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బె స్ట్ అవైలబుల్ స్కూల్స్ కు ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావాలని తెలిపారు. సామాజిక బాధ్యతగా భావించి విద్యా రంగం పై ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం క్రమ పద్ధతిలో విడుదల చేస్తుందని, డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో జరుగుతున్న పాఠ్యాంశాల బోధన, వసతులను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. బెస్ట్ అవైలబుల్ స్కూలు యజమానులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలనీ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# గోదావరి బ్రిడ్జి పనులను వేగవంతం చేయండి

**కుల సంఘ భవనాలకు స్థలాలు కేటాయించండి**

**ఆర్ అండ్ బి, రెవెన్యూ అధికారులతో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**మంథని, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):** మంథని గోదావరి బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని, శ్రీపాద రింగ్‌రోడ్డుపనులనువెంటనేప్రారంభించేగవంతంచేయాలనిమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అధికారులను, బ్రిడ్జి, రోడ్డు కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. మంథని గోదావరి బ్రిడ్జి పనులను, శ్రీపాద రింగ్ రోడ్డు పనులను సంబంధించి ఆర్అండ్ బి, రెవెన్యూ అధికారులను, కంపెనీ ప్రతినిధులతో క్యాంప్ కార్యాలయంలో రివ్యూ తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అధికారులతో రివ్యూ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రూ. 4.50 కోట్లతో మంజూరైన ఆర్ అండ్ బి అతిథిగృహానికి స్థల సేకరణ చేయాలని, వెంటనే పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మంథని మున్సిపాలిటీలో రూ.10 కోట్ల తో మంజూరైన అన్ని కులాలకు సంబంధించిన కమ్యూనిటీ హాల్స్ కు స్థలం లేని వాటికి వెంటనే ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించి వారికి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పనులు చేసుకోవడానికి అందజేయాలని రెవెన్యూ



అధికారులకు తెలిపారు. మంథనిలో హమాలీ సంఘం, ఆటో కార్మికులకు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి వారికి ఇంటి నిర్మాణం చేసుకునే విధంగా ఖాళీ స్థలాలను గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్ బి ఈఈ, రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, ఎమ్మార్వో కుమారస్వామి, జేఈ, కంపెనీ ప్రతినిధులు, పాల్గొన్నారు.

# ఉచిత వైద్యపరీక్షలను మహిళలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో "ఆరోగ్య మహిళ" కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత వైద్య పరీక్షలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నగరంలోని సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించు కుంటున్న మహిళలతో మాట్లాడి ఉచిత పరీక్షల గురించి మరింత మందికి తెలియజేయాలన్నారు. ఆరోగ్య మహిళ పరీక్షల రికార్డు పరిశీలించారు. రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాలను పక్కాగా నమోదు చేసి వారికి ప్రతి నెలా మందులు అందజేయాలనీ అన్నారు. ప్రయివేటు స్టోర్స్ లభించే అన్ని మందులు ప్రభుత్వ ఆసుపత్రి లో ఉచితంగా అందజేస్తారనే విషయంప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో రీస్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. గర్భిణీలకు సిజేరియన్ కాన్పు వల్ల కలిగే సమస్యలను వివరించి సాధారణ డెలివరీలకు ప్రోత్సహించాలన్నారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా బరువు తూస్తూ హేమోగ్లోబిన్ పరీక్ష చేయాలన్నారు.



హెచ్ బి తక్కువ ఉన్న మహిళలకు ఐరన్ మాత్రలు అందజేయడంతో పాటు పోషకాహారం సూచించాలని తెలిపారు. అనంతరం ఆరోగ్య మహిళ పరీక్షల్లో భాగంగా ఈ ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ వాహనంలో 2డి ఎకో, ఎక్సరే, మమ్మోగ్రఫి పరీక్షల తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గంభిరావుపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 14( ప్రజా జ్యోతి ) :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే గంభిరావుపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేశారు పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డ్స్ పరిశీలించి, పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేసి పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకొన్నారు ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని అధికారులకు ఎస్పీ సూచించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని అన్నారు. విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో తరచు పర్యటిస్తు ప్రజలలో తస్సబంధాలు మెరుగు పర్చుకుంటు గ్రామస్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో రౌడి షీటర్స్ లని తనిఖీ చేయాలని, ప్రతి రోజు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో



ఉండాలని, సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ అనిల్ ,సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల్లా పోలీసుల వ్యవహారం

**ఆరోపణలు ఎదుర్కొంటున్న హస్తం పార్టీ నేతలను అరెస్టు చేయాలి**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు**



**గోదావరిఖని , అక్టోబర్ 14(ప్రజా జ్యోతి):** కొంతమంది పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల వలెవ్యవహరిస్తున్నారని బిజెపిరాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ఆరోపించారు.మంగళవారం ఆయన రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ ను కలిసి వినతిపత్రం అందజేశారు.అనంతరం రామచందర్రావు మాట్లాడుతూ ఇటీవల మంచిర్యాల జిల్లాలో బిజెపి కార్యకర్త ఆత్మహత్య చేసుకున్న ఘటనలో ఇప్పటివరకు పోలీసులు ఎవరిని అరెస్ట్ చేయలేదన్నారు.ఆత్మహత్య ఘటనకు సంబంధించి చర్యలు తీసుకోవడంలో పోలీసులు ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు.ఈ విషయం పై పోలీస్ కమిషనర్ కు వివరాలు అందజేసినట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ నేతలు బిజెపి కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని,దాడులు ఆపకుంటే సహించేది లేదన్నారు.కొందరు పోలీసులు అధికార పార్టీ నేతలకు వంతపాడుతున్నారని విమర్శించారు.బిజెపి కార్యకర్త ఆత్మహత్య విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న హస్తం పార్టీ నాయకులను వెంటనే అరెస్ట్ చేయాలని,బాధ్యులైన పోలీసులను సస్పెండ్ చేయాలని రామచంద్ర రావు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.రామచంద్ర రావు వెంట ఆపార్టీ జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి,మాజీ ఎంపీ వెంకటేష్ నేత,నాయకులు గోమాస శ్రీనివాస్,కందుల సంధ్యారాణి,సోమారపు లావణ్య ఉన్నారు.

# నర్సంపేటలో ఐదుగురు దొంగల ముఠా అరెస్ట్

**2 లక్షల బంగారం వెండి,నగదు,వాహనాలు స్వాధీనం**



**నర్సంపేట/ప్రజాజ్యోతి:** నర్సంపేట నియోజకవర్గం సహా పలుప్రాంతాల్లో తాళాలు వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురి ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి నర్సంపేట పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఏసీపీ రవీందర్ మాట్లాడుతూ ఒక గ్రూప్ గా ఏర్పడిన ముగ్గురు మహిళలు, ఇద్దరు పురుషులు తాళం వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.వీరిలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఎండీ. ఇమ్రాన్ సూత్రధారి కాగా, అదే జిల్లాకు చెందిన మాదాసు భార్గవి, నవీన్ లు అతనితో చేతులు కలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి చెందిన బత్తుల రాజేశ్వరి,కుంజా విజయతో కలిసి రాత్రిళ్ళు దొంగతనాలకు పాల్పడ్డారు.నర్సంపేట డివిజన్ లో ఆగస్టు నెలలో ఖానాపురం మండలం బుధారావుపేటలో, సెప్టెంబర్ నెలలో నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్డులో గల ఓ నగల షాపులో దొంగతననానికి పాల్పడినట్లు గుర్తించారు. మరో రెండు దొంగతనాలు మహబూబాబాద్ పట్టణంలో చేసినట్లు గుర్తించారు. దొంగతనాల్లో దోచుకున్న సొమ్ములో కొంత మేరకు అవసరానికి వాడుకున్నట్లు, మరికొంత ఆటో, ద్విచక్ర వాహనం కొనడానికి వాడుకున్నట్లు పోలీసులు తెలిపారు. దొంగతనానికి పాల్పడిన వాటిలో 2 లక్షల బంగారం, 38 తులాల వెండి వీటి విలువ రూ.4 లక్షల 30వేలుగా పోలీసులు నిర్ధారించారు. వీటిలో 2 లక్షల 70 వేల వరకు ఖర్చు చేసినట్లు తెలిపారు. రూ . లక్షా ముప్పై వేలు రికవరీ చేసినట్లు స్పష్టం చేశారు.

# మంచరామిలో అంబేద్కర్ గద్దెను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు మామిడిపల్లి బాపయ్య.**



**సుల్తానాబాద్, అక్టోబర్14(ప్రజా జ్యోతి):** మండలంలోని మంచరామి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ జండా గద్దెను ధ్వంసం చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ కింద కేసు నమోదు చెయ్యాలి, భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సిజెఐ ఒక దళితుడైనందుననే ఆర్ఎస్ఎస్ ముసుగులో ఉన్న న్యాయవాది రాకేష్ కిషోర్ బూటుతో దాడి చేయడం ప్రజాస్వామ్యానికే మచ్చ అని వెంటనే నిందితుడు రాకేష్ కిషోర్ ను ఉరితీయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్,మామిడిపల్లి బాపయ్య, అంబేద్కర్ సంఘం సీనియర్ నేతలు సంకనపల్లి లక్ష్మణ్, న్యాతరి ప్రభాకర్, బచ్చలి రాజయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సీజేఐ గవాయిపై దాడికి నిరసనగా, మంచిరామి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని అడ్డుకోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఉత్తర ప్రదేశ్ గుజరాత్ బీహార్ వంటి రాష్ట్రాలలో ఇప్పటికే 57 వేల దళితులపై,దాడులు జరిగినట్లు వారు ఆరోపించారు. సమాజంలో దళితులు అత్యున్నత పదవులలో ఉంటే ఓర్వలేక బూటూ విసిరి దాడి చేయడం, హర్యాన రాష్ట్రంలో దళిత ఐపీఎస్ అధికారి పై అగ్రవర్ణ పై అధికారుల వేధింపులు భరించలేక చివరికి తన రివాల్వర్ తో ఆత్మహత్య చేసుకున్న దుర్మార్గపు సంఘటనలు అనేకం ఉన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ విగ్రహాన్ని మంచరామి గ్రామంలో ఏర్పాటు చేసేందుకు జెండా గద్దె నిర్మాణం చేస్తే, మంచరామి గ్రామానికి చెందిన ఇతర కులాల వ్యక్తులు రాత్రికి రాత్రే జెండా గద్దెను ధ్వంసం చేయడం, అధికారులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ కింద కేసు నమోదు చేయలేదని, స్వయంగా జిల్లా కలెక్టరే అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయరాదని, అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయమని అంబేద్కర్ చెప్పాడా అంటూ హేళనగా మాట్లాడడం ఒక జిల్లా కలెక్టర్గా తగదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన అధికారులే వారికి వత్తాసు పలుకుతూ, దళితులను అణిచివేస్తున్నారని, జిల్లా కలెక్టర్పై రాష్ట్ర చీఫ్ సెక్రటరీ సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. ఎస్సీ కమిషన్ నుండి సిఫార్సులు వచ్చిన కలెక్టర్ స్పందించకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. వెంటనే వంచరామి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయాలని, సీజే ఐ గవాయిపై బూటుతో దాడి చేసిన రాకేష్ కిషోర్ ను ఉరితీయాలని వారు డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు మామిడిపల్లి బాపయ్య, సంకెనపల్లి లక్ష్మణ్, న్యాతరి ప్రభాకర్, బచ్చలి రాజయ్య, చిలుక రాజేశం, రామస్వామి, శంకర్, రాజేశం, తిప్పారపు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు పట్టివేత



**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 14,ప్రజాజ్యోతి:** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు,సిఐ తెలిపిన వివరాలు ప్రకారం మంగళవారం మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న గొల్లపల్లి గ్రామానికి చెందిన కొత్తూరి రాజ్ కుమార్,కొత్తూరి కొమురయ్య,కొత్తూరి సంపత్,కొత్తూరి అరవింద్ లనుపట్టుకోగాఏలవేణి వేణు అనే వ్యక్తి పారిపోయాడు,ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి ఐదుగురు ట్రాక్టర్ డ్రైవర్ల పై కేసు నమోదు చేసి స్థానిక తహసీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేసినట్లు సిఐ తెలిపారు.ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కేసు పెట్టడమే కాకుండా వారిని తహసీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# బిసిలను అణిచివేసేందుకే అగ్రవర్ణ ఆదిపత్య కులాల కుట్రలు

**చెన్నారావుపేట అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండల కేంద్రంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై మండలంలోని బీసీ నాయకులతో పెద్ద ఎత్తున ప్రధాన రహదారిపై రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా హైకోర్టులో అగ్రకుల రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కావాలని హైకోర్టులో పిటిషన్ వేసి బీసీల రిజర్వేషన్లను కుట్రపూరితంగా ఆపడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్టంలో 60 శాతానికి పైగా ఉన్న బిసిలను79 ఏళ్లుగా అణిచివేతకు గురి చేస్తూ విద్య వైద్య ఉద్యోగం ఉపాధి రంగాలతో పాటు రాజకీయ రంగంలో జనాభా దామాషా ప్రకారం వనరులు రాకుండా రాజకీయ అధికారం లేకుండా స్వతంత్ర భారత దేశంలో అణిచివేసేందుకు కొనసాగుతున్న కుట్రలో భాగమే అని అన్నారు. బీసీ సంఘాల పోరాటాల ఫలితంగానే 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే సమయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు చూస్తే బీసీ రిజర్వేషన్ల పై జి ఓ ఇచ్చింది రెడ్డి ప్రభుత్వం అడ్డుకుంటుంది రెడ్డి కులాలు రెడ్డి జాగృతి అనేది స్పష్టంగా అర్థం అవుతుందని ఇప్పటికైనా బీసీలు ఆలోచన చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా కొంతమంది బీసీ నాయకులు, ప్రజాప్రతినిధులు అగ్రవర్ణ పార్టీలకు చెంచాలుగా మారారని అటువంటి వారు ఇంకా ఎవరైనా ఉంటే సోయి తెచ్చుకుని 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునేందుకు బీసీ సంఘాలతో కలిసి రావాలని సూచించారు. ఈ అగ్రవర్ణ ఆధిపత్య కులాల దాడి బీసీల ఆత్మగౌరవం పై కొనసాగుతున్న దాడి అని డ్యాగల శ్రీనివాస్ మండి పడ్డారు. బిసి రిజర్వేషన్ 42శాతం బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ లో చేర్చితేనె రక్షణ ఉంటుందని తెలిసిన ఈ దోపిడీ అగ్రవర్ణ పాలక ప్రతిపక్ష పార్టీల కుట్రల ఫలితమే హైకోర్టు స్టే అని అందుకే రాబోయే రోజుల్లో బీసీ సమాజం ఈ అగ్రవర్ణ పార్టీల కుట్రలను తిప్పికొట్టే విధంగా మార్పు చెందాలని అన్నారు. మా పోరాటం బీసీ రిజర్వేషన్లతో పాటు హక్కులను సాధించుకునే వరకు మా పోరాటం తెలంగాణ ఉద్యమం తరహాలో కొనసాగుతుందని డ్యాగల శ్రీనివాస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్,మొర్రి కట్టయ్య, కొత్తపల్లి బోస్ తదితరులు పాల్గొన్నారు.